



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 6 అక్టోబర్ 2025 పేజీలు 8


# చేవెళ్ళ చుట్టే...
# జెడ్పీ రాజకీయం

- 25 ఏళ్ల తర్వాత ఎస్సీ మహిళకు జడ్పీ పీఠం రిజర్వ్
- సతుల కోసం పావులు కదుపుతున్న పతులు
- పార్టీ టికెట్ కోసం అధికార పార్టీ నుంచి తీవ్ర పోటీ
- జడ్పీటీసీ టికెట్ల కోసం పలువురు కాంగ్రెస్ నేతల ఒత్తిడి
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో అభ్యర్థి ఎంపికపై కసరత్తు
- తెరపైకి ఆశావహులు, నేతల చుట్టూ ప్రదక్షిణలు
- జడ్పీ పీఠంపై ప్రధాన పార్టీల ఫోకస్
- వ్యూహ రచనలు చేస్తున్నట్లు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) : స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యుల్ విడుదల కావడంతో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. 25ఏళ్ల తర్వాత జడ్పీ పీఠం ఎస్సీ మహిళకు కేటాయించడంతో ఆసక్తికరమైన రాజకీయాలు చోటు చేసుకుం టున్నాయి. జడ్పీపీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. జిల్లా రాజకీయాలు పరిషత్ చుట్టూనే తిరగడంతో పాటు రాజకీయ సమీక రణాలు సైతం మారిపోయాయి. జడ్పీ పీఠం కోసం అధికార కాంగ్రెస్ ఇప్పటికే వ్యూహరచన మొదలు పెట్టింది. జిల్లాలో అత్యధికంగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గానికే ఎస్సీ రిజర్వ్ కావడంతో జడ్పీ రాజకీయమంతా చేవెళ్ల చుట్టే తిరుగుతోంది. ఇక్కడ నుంచి పోటీ చేసి గెలుపొందిన మహిళా అభ్యర్థికే జడ్పీ పీఠం దక్కనుంది. జడ్పీ టికెట్ దక్కించుకునేందుకు నేతలు పోటీ పడుతున్నారు. ఎన్నికలకు నామినేషన్ వేసేందుకు సమయం దగ్గర పడుతుంది. దీంతో జడ్పీ స్థానాలకు ప్రతిపాదనలు రూపొం దించాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించడంతో పార్టీలో నేతల హడావుడి మొదలైంది. ఒక్కో స్థానానికి బలమైన, అర్హులైన ముగ్గురేసి అభ్యర్థుల పేర్ల ప్రతిపాదనలతో జాబితాలు సిద్ధం చేయాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించిన నేపథ్యంలో టికెట్‌కోసం తమ పేరు, తమ సతుల పేర్లను ప్రతిపాదించాలని ఆశావహులు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకు వస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు ధీటుగా అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలిపేందుకు బీఆర్ఎస్, బీజేపీ ముందుకు సాగుతున్నాయి.

1978 ఆగస్టు 15న జిల్లా ఏర్పాటైంది. టీడీపీ తరపున తూళ్ల దేవేందర్‌గౌడ్, ఆతర్వాత ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన

మిగతా 2లో

మర్పల్లి జడ్పీటీసీ,ఎంపీపీపై కాంగ్రెస్, బిఆర్‌యస్

# ఎవరి ధీమా వారిదే మేమంటే మేము

▶▶ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ▶▶ ప్రజా వ్యతిరేకత బిఆర్‌యస్



మర్పల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05) మర్పల్లి మండల జడీ టీసి,ఎంపీపీ పీఠం కైవసం కోసం ఎవ్వరికి వారే ఓ వైపు కాంగ్రెస్, వారి వ్యూవాలు పన్నుతూ ఇప్పటి నుండేఎన్నికల కోసం ఆయా పార్టీ నాయకులతో లపాయిగా మంతనాలు రహాస్యంగా సమవేవాలు పెడుతూ మంతనాలు జరుపు తుండగా, బిఆర్‌యస్,తమ తమ నాయకులతో చర్చులు,చేస్తూ వారి వారి నాయకులతో అంతర్గతంగా మంతనాలు చేస్తున్నట్లు విశ్వనీయా సమాచారం,ఇక భాజాపా పార్టీకి వస్తే వారి వారి మధ్య సమన్వయం లోపించిఅంతర్గత పోరుతో గ్రూపు రాజకీయాలు మొదలైనట్లు సమాచారం.ఇక ఇంటి పోరుతో రచ్చనెల గెలుస్తారనేధి జగమెరిగిన సత్యంకాంగ్రెస్ నాయకులు ఎవ్వరు చేయనీ సంక్షేమ పథకాలు,2 లక్షల రుణమాఫీ,ఇండ్లుతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది గ్రామాల అభివృద్ది నిధుల రాక ప్రభూత్వం భల పరిచిన అభ్యర్థులు గెలుస్తే మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ది జరిగే అవకాశాలు ఉంటాయనీ మన రాష్ట అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ సంతనియేజకవర్గం వలన మరిన్ని నిధులతో గ్రామాలు మరింత అభి వృద్ది చెందూతాయనీ కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్త పరుస్తూ.కాంగ్రెస్ పారీ ట అభ్యర్థుల విజయానికి కలిసి కట్టుగాపని చేయానలీ ఇటీవల మండలంఓని ఓ ఫా హౌజ్‌లో స్పీకర్ జి.ప్రసాద్ కరుమాం సమక్షంలో మండల నాయకులు రాహాస్య సమావేశాలు జిరిపినట్లు సమాచారం. అంద రు కలిసి కట్టుగా విభేధాలు మరిచి మండల జడ్పీటీసి,ఎంపీపీ కైవసం చేసుకుని మర్పల్లి మండలం మరోసారి కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలుపాలనీ ఎవ్వరికి అన్యాయం

మిగతా 2లో

## ఎన్నికల తర్వాతే ప్రజావాణి

### కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

# రోడ్డుపై వర్షపు నీరు

### కల్వర్టును పూర్తిగా మూసివేసిన ప్రైవేట్ వెంచర్



మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 5 ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ నుండి గుల్లపోచంపల్లి వెళ్లే రహదారి మధ్యలో సోమశితా వెంచర్ వారు వెంచర్ లోని వర్షపు నీటిని ప్రధాన రహదారిపై వదిలిపెడుతుండడంతో ఆ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వాహనదారులు అదుపుతప్పి కింద పడిపోతున్నారని, వర్షపు నీరు వెళ్లే కల్వర్టును పూర్తిగా మూసివేయడంతో వర్షపు నీరు రోడ్డుపైనే ప్రవహించి రోడ్డు గుంతల మయం అవుతుందని, ఎక్కువ కాలం మనవలసిన రోడ్డు ఈ వర్షాకాలంలో నిత్యం వర్షపు నీరు ప్రవహించడంతో గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని కావున మున్సిపల్ అధికారులు స్పందించి ఆ వెంచర్ వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వాహనదారులు కోరుకుంటున్నారు.

సూర్య కథనానికి స్పందన

# అధికారులు అప్రమత్తం

మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) : ఎన్నికల ప్రవర్తన నియమావళి నిర్వర్తించ డానికి అధికారులు చర్యలు చేపట్టారు. 'ఎన్నికల కోడ్ కూసిన అధికారులు మేల్కొనలే' అని సూర్య దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి అధి కారులు స్పందించి అప్రమత్తమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి సక్రమంగా నిర్వహించడానికి ఉన్నత స్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలతో గ్రామ స్థాయిలో అధికారులు చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఉన్న శిలాఫలాకాన్ని, అలాగే గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రాజకీయ నాయకులు ప్రారంభించిన శిలాఫలకాలు, శంకుస్థాపన గద్దెలను మూసివేశారు.


సూర్య
05 Oct 2025 - Page 1
ఎన్నికల కోడ్ కూసినా..
అధికారులు మేల్కొనలే!
ఎన్నికల ప్రవర్తన నియమాలు గాలికి

సూర్యలో ప్రచురిత మైన కథనం




శిలాఫలకాలు, శంకుస్థాపన గద్దెలను మూసివేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

మర్పల్లి జడ్పీటీసి,ఎంపీపీపై కాంగ్రెస్, బిఆర్‌యస్

# ఎవరి ధీమా వారిదే మేమంటే మేము

**మొదటిపేజీ తరువాయి...** జరుగ కుండా చూస్తాననీ ప్రసాద్‌కుమార్ హామి ఇచ్చినట్లు విశ్వనీయా సమాచారంఇక బిఆర్‌యస్ నాయకులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌సహాయా సాకారంతో కాంగ్రెస్ చేపడుతున్నా ప్రజావ్యతిరేక పథకాలు అందరికి న్యాయం చెయ్యనీ 2లక్షల రుణమాఫి,రైతు భందూ,రైతు భీమా, వంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల వద్ద కు వెళ్ళి ప్రజా చైతన్యం చేసి మర్పల్లి మండల జడ్పీసీటు,మండల ఎంపీపీ మరో సారి కైవసం చేసుకోవాలనీ ఉవ్వీలూరుతున్నట్టు తెలిసింది.మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కార్యకర్తలకు,బిఆర్‌యస్,నాయకులకుఎప్పట్కిప్పుడూ చైతన్యం చేస్తూ బిఆర్‌యస్ చేసిన అభివృద్ధి ప్రజలకు వివిరిస్తూ ప్రజల వద్దకు వెళ్ళానీ సూచించి నట్లు విశ్వనీయా సమాచారం,ఇక మర్పల్లి మండల బాజాపా పార్టీలో అంతర్గత విభేదాలు ముధిరి పాకానపడ్డట్లు సమాచారం,మాజీ మండలఅధ్యక్షుడు,మల్లేశ్‌యాదవ్,ప్రస్తుత అధ్య క్షుని మధ్య సయేద్యలేనట్లు సమాచారం,ఇక అంతర్గత పోరుతో ఎన్నికలలో ఎలా పోటి చేస్తారో వేచి చూడాలి మరి,వారి మధ్య సయేద్యకుదురాలంటే ఎంపీ,కొండ విశ్వేశ్వర్‌రెడ్డి జ్యోక్యం చేసుకుని వారి మధ్య విభేదాలను దూరం చేసి పార్టీని ఏకత్రాటి పై తెస్తే వారు కూడ ఎన్నికలలో పాల్గోన్ని గత ఎంపీ ఎన్నికలలో వచ్చిన ఫలితాల మాదిరిగా పోటి చేస్తే భాజాపా గెలుపుకూడ ఉండవచ్చుననీ నేడు యువత భాజాపా పై అ1ధికంగా మోజు చూపుతున్నారనీ కొందరు పేర్కోనడం గమనార్హం

## నంది వనపర్తి రాజకీయంలోకి సాంకేతిక విద్యావేత్త...

**- షెడ్యూల్ కులంలో పుట్టి విదేశాల్లో ఉద్యోగం - రియల్ వ్యాపారంలో అడుగుపెట్టి తన మార్క్ కొనసాగిస్తున్న గోరటి వెంకటేష్**



యాచారం, మేజర్ న్యూస్ :అక్టోబర్ 5): యాచారం మండల కేంద్రంలోని నంది వనపర్తి గ్రామంలో సర్పంచి ఎస్సీ రిజర్వేషన్ రావడంతో, నూతన అభ్యర్థులుగా ఎంతోమంది ఉత్సాహం చూపిస్తున్నారు. రిజర్వేషన్ ఎస్సీ ఖరారులో భాగంగా సొంత ఊరికి మంచి చేయాలి, గ్రామీణ యువతను ఉన్నత విద్య వైపుకు నడిపించాలనే సంకల్పంతో సర్పంచి అభ్యర్థిగా పోటీ చేయడానికి గోరటి వెంకటేష్( అలియాస్ గణేష్) ఎలక్షన్ బరిలో దిగనున్నారు. గోరటి భారతమ్మ, బిక్షపతి దంపతుల మూడవ సంతానం గోరటి వెంకటేష్, తన తండ్రి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో వంట పని చేస్తూ జీవనం సాగించేవారు. చిన్నప్పటినుంచి చదువులో చురుకుగా ఉన్న వెంకటేష్ ను గ్రామీణ ప్రాంతాల చురుకైన విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష రాయించడం తో ఉత్తీర్ణులైన వెంకటేష్ పదవ తరగతి, ఇంటర్ విద్య మొత్తం నవోదయాలో పూర్తి చేశారు. అనంతరం ఎంసెట్లో ఉత్తీర్ణులై ఇంజనీరింగ్ చేరి, ఇబ్రహీంపట్నం రాజమహేంద్ర కళాశాలలో ఇంజనీరింగ్ డిగ్రీ పొందారు. ఎన్నో సాఫ్ట్వేర్ కంపెనీల ఇంటర్వ్యూలో ఉత్తీర్ణుడైన వెంకటేష్ తను ఎంచుకున్న సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగంలో చేరి, తన నైపుణ్యంతో తక్కువ కాలంలోనే బెస్ట్ ఇంజనీర్ గా పేరు తెచ్చుకున్నారు. అనంతరం విదేశాల్లో సైతం తన నైపుణ్యాన్ని ప్రదర్శించి, ఐదేళ్లు కుటుంబాన్ని వదిలి దుబాయ్ లో పనిచేశారు. మళ్లీ స్వదేశానికి తిరుగు ప్రయాణమై సాఫ్ట్వేర్ రంగాన్ని వదిలి, రియల్ వ్యాపారంలోకి దిగారు. తక్కువ కాలంలోనే తన నైపుణ్యంతో పనిచేస్తూ, మార్కెట్లో తన మార్కును కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా గోరటి వెంకటేష్ (అలియాస్ గణేష్ ) మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ... చదువులో, ఉద్యోగంలో, వ్యాపారంలో తన శక్తి వంచన లేకుండా కష్టపడి గమ్యాలను అధిగమించానని, అణగారిన కులంలో పుట్టినా, అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు కొనసాగుతున్నానని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని పిలునిచ్చారు. గ్రామ మొదటి పౌరుడిగా ఉండి, ఉన్నత విద్యకోసం యువత కు సలహాలు, సూచనలు చేస్తనన్న దృఢ సంకల్పం తో, సొంత ఊరికి సేవ చేయాలనే దృక్పథంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ముందుకు వస్తున్నానని, నంది వనపర్తి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు.

## జగజ్జీవన్ రామ్ విగ్రహ తల భాగానికి పెట్టిన మాస్క్ వెంటనే తీసివేయాలి



యాచారం,మేజర్ న్యూస్ (అక్టోబర్ 5 ): యాచారం మండల కేంద్రంలోని మొండి గౌరెల్లి గ్రామంలో పంచాయతీ సిబ్బంది బాబు జగజ్జివన్ రామ్ విగ్రహ తల భాగానికి పెట్టిన మాస్క్ వెంటనే తొలగించాలని గ్రామస్తులు నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని మొండి గౌరెల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది ఆదివారం బాబు జగజ్జివన్ రామ్ విగ్రహ తల భాగానికి మాస్క్ తొడిగారు. ఈ సందర్భంగా మాస్క్ గమనించిన గ్రామస్తుడు ప్రవీణ్ కుమార్, పలువరు గ్రామస్థులతో కలిసి విగ్రహం దగ్గర నిరాహార దీక్ష నిర్వహించారు. ప్రవీణ్ మాట్లాడుతూ... మహాత్ముడైన బాబు జగజ్జీవన్ రామ్ కి మాస్క్ తొడగడమేంటని, దళిత మహానుభావుడు కాబట్టే పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకొని మాస్క్ తొడిగారని ఆరోపించారు. మాస్క్ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పంచాయతీ సిబ్బంది జగజ్జీవన్ రామ్ విగ్రహానికి మాస్క్ తొడిగినందుకు గ్రామస్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# చేవెళ్ళ చుట్టే... జెడ్పీ రాజకీయం

**మొదటిపేజీ తరువాయి...** కేఎస్ రత్నం ఎన్నికయ్యారు. అదే పార్టీకి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ చైర్మన్ పదవి చేపట్టారు. మహిళా జనరల్ కేటగిరిలో పట్నం సునితా మహేందర్‌రెడ్డి వరుసగా రెండు పర్యాలయాలు చైర్‌పర్సన్‌గా పని చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మహేశ్వరం జడ్పీటీసీ అభ్యర్థి తీగల అనితారెడ్డి బీఆర్ఎస్ మద్ధతుతో ఈ పీఠాన్ని దక్కించుకుంది. 25 ఏళ్ల తర్వాత జడ్పీ స్థానం ఎస్సీ మహిళకు కేటాయించారు. జిల్లాలో 21 జడ్పీటీసీ స్థానాలు ఉండగా ఇందులో మహిళలకు 9 స్థానాలు రిజర్వ్ అయ్యాయి. ఎస్టీలకు 3, ఎస్సీలకు 4,బీసీలకు 9,జనరల్ 5 స్థానాలు రిజర్వ్ అయ్యాయి. ఎస్సీలకు కేటాయించిన 4 స్థానాల్లో శంకర్‌పల్లి, చేవెళ్ల ఎస్సీ జనరల్ కాగా షాబాద్, కందుకూరు జడ్పీటీసీ స్థానాలు ఎస్సీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. షాబాద్, కందుకూరు స్థానాల్లో గెలిచిన మహిళా జడ్పీటీసీలు జడ్పీ స్థానాలకు దక్కే అవకాశాలు ఉనప్పటికీ.. చేవెళ్ల, శంకర్‌పల్లి జడ్పీటీసీ స్థానాల్లో నేతలు వారి సతులను ఎన్నికల బరిలో నిలిపేందుకు పావులు కదుపుతున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడిన వారు తమకు పార్టీ టికెట్ ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. చేవెళ్ల శాసన సభ నియోజకవర్గ స్థానంలో స్వల్ప మెజారిటీతో ఓటమి చెందిన పామెన భీంభరత్ తన సతీమణిని ఎన్నికల బరిలో దింపి జడ్పీ పీఠాన్ని దక్కించుకోవాలని ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడిన చేవెళ్లకు చెందిన సున్నపు వసంతం చేవెళ్ల జడ్పీటీసీ టికెట్ ఆశిస్తున్నాడు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తన సతీమణి లేదా కోడలను జడ్పీ పీఠంపై కూర్చేబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ స్థానాలు ఎస్సీ రిజర్వ్ కావడంతో గెలిచే స్థానాల్లో టికెట్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే నేతలంతా సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమకు టికెట్ ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఇందుకోసం పైరవీలు ప్రారంభించారు. కందుకూరు ఇప్పటికే రెండు పర్యాయాలు జడ్పీటీసీగా పనిచేసిన మహిపాల్ ఈ సారి కందుకూరు జడ్పీస్థానంపై కన్నేశాడు. ఈ స్థానంపై తన భార్యను పోటీ చేయించి జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకోవాలని శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే పార్టీ నుంచి చిర్రసాయిలు, మంద సాయిలు పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. కందుకూరు జడ్పీటీసీ ఎస్సీ మహిళకు కేటాయించినప్పటికీ... జడ్పీ రాజకీయమంతా చేవెళ్ల చుట్టే తిరుగుతోంది.

***జడ్పీ చుట్టే పాలిటిక్స్..***

జిల్లాలో కీలకమైన జడ్పీ చైర్‌పర్సన్ పదవిపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు పోకస్ పెట్టాయి. ఎలాగైనా ఈ సారి జడ్పీని దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నాయి. ప్రధాన పార్టీలు శక్తియుక్తులు ప్రదర్శించి సర్వశక్తులొడ్డి ఫైట్ చేయనున్నాయి. ఎవరికి వారే బలమైన అభ్యర్థిని బరిలో దింపాలని, ఆరు నూరైనా జడ్పీ పీఠంపై తమ పార్టీ జెండా ఎగరవేయాలని చూస్తున్నాయి. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినప్పటికీ.. అధికార పార్టీలోనే నువ్వా.. నేనా? అన్న రీతిలో రసవత్తరంగా కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**గత 25 ఏళ్ల క్రితం జడ్పీ చైర్మన్‌గా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం...**

బీజేపీ పార్టీ టికెట్ ఇస్తే తన భార్యను జడ్పీ బరిలో నిలపనున్నట్లు సమాచారం. అలాగే బీజేపీ నుంచి ముడిమ్యాలకు చెందిన శేరి నర్సింగ్‌రావు తన కుమారుడు టికెట్ ఆశిస్తునట్లు తెలుస్తోంది. చేవెళ్ల జడ్పీటీసీ స్థానానికి బీఆర్ ఎస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు జడ్పీటీసీ టికెట్ కోసం పోటీ పడుతున్నారు. వీరిలో కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నాన్ చెరుకు చెందిన పులిమామిడి నారాయణ ఉన్నాడు. ఆయన తన భార్యను రంగంలో దింపి జడ్పీని సీటును దక్కించుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ముడమ్యాలకు చెందిన శేరి దర్శన్ బీఆర్ఎస్ నుంచి పార్టీ టికెట్ ఆశిస్తున్నాడు. శంకర్‌పల్లి జడ్పీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గోపులారం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నుంచి మాజీ సర్పంచ్ శ్రీధర్, బీజేపీ నుంచి మహాలింగపురంకు చెందిన భవాని నందు పేర్లు వినిపిస్తోన్నాయి. కందుకూరు జడ్పీ స్థానంలో బీఆర్ఎస్ నుంచి తాండ్ర ఇందిరా దేవేందర్, జె. పరంజ్యోతి, పొట్టి జయశిల ఆనంద్ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. బీజేపీ నుంచి మంద జ్యోతి పాండు, మంచాల యాదయ్య టికెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఎమ్మెల్యే కాలే యాదయ్యపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు



శంకర్పల్లి మెజర్ న్యూస్ (అక్టోబర్ 5)చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని శంకరపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున శంకరపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డబ్బులు ఇచ్చి పదవులు ఇచ్చారని ఎమ్మెల్యే పై ఆరోపణలు చేసిన వారు, నిరూపణలు చేయగలరా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే యాదయ్య పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇచ్చి, ప్రతి ఒక్కరికి న్యాయం చేశారని అన్నారు.

**మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి**

ఎలాంటి నిరూపణలు లేకుండా ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం, ఇష్టానుసారం, తమకు ఇష్టం వచ్చినట్లు ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. శంకర్పల్లి మండలం మరియు మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే యాదయ్య చేసిన అభివృద్ధి పనులు కనబడటం లేదా అని ప్రశ్నించారు. మూడుసార్లు వరుసగా చేవెళ్ల గడ్డపై ఎమ్మెల్యే గా యాదయ్య గెలుపొందారు అంటే, ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నిదర్శనమని అన్నారు. నిరూపణ లేకుండా ఇష్టానుసారం ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే పరువు నష్ట దావా వేస్తామని తెలిపారు. శంకర్పల్లి మార్కెట్లో కొందరు వ్యాపారస్తులు ఉల్లిగడ్డ బస్తాకు నాలుగు నుంచి ఐదు కిలోలు తరుగు అని రైతులను మోసం చేస్తున్నారని, ఇప్పటినుంచి మార్కెట్లో అర్తి వ్యాపారస్తులు ఉల్లిగడ్డకు క్వింటాల్కు ఒక కేజీ మాత్రమే తరుగు తీయాలని సూచించారు. ఈ మేరకు తాము తీర్మానం కూడా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, డైరెక్టర్లు ప్రశాంత్,సర్తాజ్, మల్లేష్, చంద్రశేఖర్, శ్రీహరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన కే లింగం...

**- నంది వనపర్తి లో టిఆర్ఎస్ మొదటి జెండా పాతిన ఘనత... - నీతి, నిజాయితీ తన లక్ష్యం - ఎంపీటీసీగా రెండుసార్లు ఓటమి**

యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05): గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మొదటి జెండా పాతి, తీవ్ర స్థాయి లో తెలంగాణ కోసం ఉద్యమం జరుగుతున్న సమయం లో యాచారం మండల కేంద్రం లో ఎన్నో ఉద్యమాలు చేసి, స్వ రాష్ట్ర జెండా తెలంగాణ లో ఎగిరేంతవరకు అహర్నిశలు పార్టీ కోసం పోరాడారు నంది వనపర్తి గ్రామానికి చెందిన కొంగరి లింగం (చంటి). గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నుంచి టికెట్ తెచ్చుకొని ఎంపీటీసీ గా పోటీ చేసి ఓటమి చెందారు. పుట్టుకతో పేదరికంలో జన్మించిన కొంగరి లింగం ఎన్నో కష్టలు పడ్డారు. అయినా మొక్కవోని ధైర్యం తో నీతి, నిజాయతీ నమ్ముకున్న తాను మరో సారి ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఇదిలా ఉండగా 2025 స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం తో నందివనపర్తి ఎస్సీ రిజర్వేషన్ రావడం తో కొంగరి లింగం బరిలో ఉంటే బాగుంటుంది అని పలువురు నందివనపర్తి గ్రామస్థులు అనుకుంటున్నారు. లి ఓటు కు నోటు బంద్ చేయాలి, మద్యం మత్తు లో ఓటు వేయొద్దు, ఈసారి ఇవి లేకుండా నంది వనపర్తి లో ఓట్లు జరగాలని, ఇవి లేకుండా బరిలో ఉండే నాయకులకు, కష్ట పడి పని చేసే లీడర్లకు మద్దతుగా నిలువాలి.

పంది దశరథ ( నంది వనపర్తి గ్రామస్తుడు). యువ నాయకులకు, గ్రామ క్షేమం కోరే నాయకులకు పట్టం కట్టాలి, కష్టం విలువ తెలిసి, అందరికి చేదోడు వాదోడుగా ఉండాలి.



# కల్లు ధర తగ్గించాలని రోడ్డుపై బైఠాయింపు...



పెద్దేముల్,మేజర్ న్యూస్ ( ఆక్టోబర్ 05)ః కల్లు ధర తగ్గించాలంటు అదివారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ గ్రామస్థులు రోడ్డు ఎక్కారు. రోడ్డు పై బైఠాయించి కల్లు ధరకు తగ్గించాలంటు నినాదాలు చేశారు. పాత ధరతో కల్లు విక్రయాలు జరిగే వరకు కల్లు విక్రయాలు చేయరాదని పట్టు బట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల కేంద్రంలో సుమారు ఎనమిది ప్రభుత్వం అనుమతి పోందిన కల్లు దుఖాణాలు ఉన్నాయి. అక్కడ వారు గత కొంత కాలం నుండి కల్లును విక్రయాలు చేస్తారు. గత ఏడాది రూ.10లకు కల్లు సీసా విక్రయాలు చేసేది. దానిని కల్లు యజమానులు రూ.10 కల్లు సీసాను దసరా పండుగ నుండి రూ.15లకు విక్రయాలు చేయాలని నిర్ణయించుకున్నారు. పండుగ మరుసటి రోజు రూ.10 ఉన్న కల్లును రూ.15లకు చేయడంతో అప్పటి నుండి గ్రామంలో కల్లు గోడవలు జరుగుతుందన్నాయి. వారు విక్రయాలు చేయడం వీరు కల్లు సీసలు పగుల గోట్టడం కొనసాగుతుంది. దీంతో అధివారం పెద్దేముల్ గ్రామస్థులు తాండూరు-సంగారెడ్డి ప్రధాన రహదారిపై పెద్దేముల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లె మార్గంలో చెట్ల రెబ్బలు రోడ్డుపై వేసి బైఠాయించారు. ఈ విషయాన్ని తెలసుకున్న పెద్దేముల్ పోలీసులు అక్కడికి వచ్చి వారిని సముదాయించి అక్కడి నుండి వారిని పంపించారు. కల్లు ధరను

– పోలీసులు రాకతో వెళ్లి పోయిన గ్రామస్థులు





పెంచరాదని కోరగా తమ గోడు ఎవరు పట్టించుకోవడం లేదని, పెద్దేముల్ మండలంలో ఒక్క లైసెన్స్‌పై రెండు , మూడు దుఖాణాలు పెట్టి విక్రయాలు చేస్తే వాటిని ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## ఈర్లపల్లి రమేశ్‌కు సాహితీ కళా సేవా సమితి పురస్కారం



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 5 ): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని లగచర్ల గ్రామానికి చెందిన ఈర్లపల్లి రమేశ్ సాహితీ కళా సేవా సమితి ఆధ్వర్యంలో పురస్కారం అందుకున్నారు. దసరా, బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వివిధ రంగాల్లో కళాకారులకు పురస్కారాలు అందించారు. లగచర్లకు చెందిన ఈర్లపల్లి రమేశ్ నిత్యశ్రీ యూ ట్యూబ్ ఛానల్ ద్వారా సమాజానికి దోహదపడే అంశాలపై గత కొన్ని సంవత్సరాలుగా షార్ట్ ఫిల్మ్‌లు, పాటలతో గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇందుకు సాహితీ కళా సేవా సమితి ఆధ్వర్యంలో ఆయనకు సంస్థ అధినేత స్వప్న కిషోర్ పురస్కారం అందించారు. తనకు పురస్కారం అందించడంతో ఈర్లపల్లి రమేశ్ ధన్యవాదాలు తెలిపారు.

## చాకలి లింగయ్య కుటుంబానికి యస్.కే.ఆర్ ట్రస్టు ఆర్థిక సహాయం



మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05)మర్పల్లి మండలంలోని బూచన్ పల్లి గ్రామానికి చెందిన చాకలి లింగయ్య అనార్గ్యోంతో ఆదివరము మృతి చెందగా ఈ విషయం ఆగ్రామ కమిటి కాంగ్రెస్ పార్టీ అ ధ్ యక్ష ుడ ు వెకంట్‌రాంరెడ్డి ద్వారా తె ల ుసుక ున్న యస్.కేఆర్ ట్రస్టు చర్మన్ సనగారి కొండల్‌రెడ్డి ఐదు వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.సంపాదన చేసేది అందరు కాని వారిలో నుండి కొంత శాతం దానధర్మాలు చేసేది కొందరు మాత్రమే ననీ మర్పల్లి మండలంలో ఎవ్వరు మరణించినా కొండల్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరమార్శించి 5 వేల రైపాయలు ఆర్థిక సహాయం చేయడం వారికే దక్కింది.వార్డుమాజీ సభ్యులు,మహెందర్, నాయకులు,బక్రోద్దీన్, యాదవరెడ్డి తదితరులు వారికుటుంబాన్ని పరమార్శించారు.

## మానవత్వం చాటుకున్న సోదరులు

**దొరికిన బంగారు గొలుసును పోలీసులకు అప్పగింత**



మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 5 సరదాగా చాయ్ తాగేందుకు వెళ్లిన ఇద్దరు సోదరులకు రెండున్నర తులాల బంగారు గొలుసు దొరికింది. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి మైసమ్మలో ఆదివారం జరిగింది. కుంటాల నవీన్ కుమార్, కుంటాల అనిల్ కుమార్ సోదరులు గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసరే గడిలో నివాసం ఉంటారు వారికి సమీపంలో ఉన్నటువంటి గండి మైసమ్మ వద్ద ఉన్న పిస్తా హౌస్ లో చాయ్ తాగేందుకు వెళ్లగా వారికి రెండున్నర తులాల బంగారు గొలుసు దొరికింది. ఈ విషయాన్ని గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సుధాకర్ కు తెలియజేసారు. మారేపల్లి సుధాకర్ అలాగే సోదరులు కుంటాల నవీన్ కుమార్, కుంటాల అనిల్ కుమార్ కలిసి దుండిగల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డికి బంగారు గొలుసును అప్పచెప్పారు. అనంతరం పోలీసులు గొలుసు పోగొట్టుకున్న వారిని పిలిపించి రెండున్నర తులాల బంగారు గొలుసును అందజేశారు. మానవతా దృక్పథంతో దొరికిన సొమ్మును పోలీసులకు అప్పగించి మానవత్వం చాటుకున్న వారిని పోలీసులు అభినందించారు.

## నగరంలో ది హౌస్ ఆఫ్ కోయిలాను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరం లోని కాకతీయ హిల్స్ రోడ్ నెం 11 లోని అలంగీర్ మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ది హౌస్ ఆఫ్ కోయిలా %-% కిచెన్, కేఫే, అండ్ బేక్ హౌస్' ను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (%పూజ%) చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ %-% వినూత్నంగా ఫుడ్ లవర్స్ కోసం "కిచెన్, కేఫే, బేక్ హౌస్‌ను ఒకేచోట ఏర్పాటు చేయడం ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. విభిన్న రుచులకు ఫుడ్ హబ్‌గా పేరున్న గ్రేటర్ సిటీ లో ది హౌస్ ఆఫ్ కోయిలా అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. 'ది హౌస్ ఆఫ్ కోయిలా' డైరెక్టర్ పి. రేవతి మాట్లాడుతూ %-% "శాకాహార, మాంసాహార దక్షిణ భారత వంటకాలతో పాటు పిజ్జాలు, పేస్ట్రీలు, తాజా బ్రెడ్‌లు, కేకులు, ఆర్టిసనల్ కాఫీలు, ఐస్ క్రీమ్‌లు, డెజర్ట్‌లు ఇంకెన్నో ఇక్కడి ప్రత్యేకమన్నారు. కార్పొరేట్ లంచ్‌లకు, పార్టీ ఆర్డర్లు, ప్రత్యేకంగా ప్లాన్ చేసిన ఫుడ్ ఎక్స్‌పీరియన్స్‌లు కూడా ఇక్కడ లభిస్తాయని తెలిపారు.

## పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రేవంత్ భరోసా

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**



శామీర్‌పేట, అక్టోబర్ 5 (మేజర్ న్యూస్): పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇస్తున్నారని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు.

మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామానికి చెందిన కాసుల మల్లేష్‌కి రూ.27,500, ఉప్పెన కృష్ణవేణికి రూ.60,000 ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నర్సింలు యాదవ్ మాట్లాడుతూ, "పేదల ఆరోగ్యం కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యం. ఎవరూ వైద్య ఖర్చుల భారంతో ఇబ్బంది పడకూడదన్న దృష్ట్యా సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. ప్రతి పేద కుటుంబం ప్రభుత్వం సహాయాన్ని పొందేలా కృషి చేస్తాం" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేశవరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్, మైనార్టీ నాయకుడు యూసఫ్, లబ్ధిదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.
లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లభించిన సాయానికి ప్రభుత్వం మరియు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికుల హక్కుల రక్షణకై బలమైన పోరాటాలు నిర్మించాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలోని కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ గ్రూపులకు అనుకూలంగా తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలనీ, కార్మికుల ప్రయోజనాలను, హక్కుల రక్షణకై అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బలమైన పోరాటాలు నిర్మించాలని ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి కోరారు. ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,హెచ్ఎండబ్ల్యూఎస్ %ఉ% ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ చైర్మన్ మొగుళ్ళ రాజిరెడ్డి నేతృత్వంలో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు టిజెఈయు ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్, అల్లి శ్రవాన్ కుమార్, ఎండీ జాంగిర్, ఈ.చంద్రశేఖర్, రమణారెడ్డి, బి.దేవేందర్, ఎం.రాజా, కె.ఆనంద్ రెడ్డి, ఎం.రాంచేందర్, బి.శంకర్ ప్రకాష్, హాసిం, సి.రాజు, శ్రీనివాస్ యాదవ్, శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## 'మనోవిహారి'అనువాద కవిత్వం ఆవిష్కరణ!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః పసుపులేటి దినకరరావు ఆంగ్లంలో రచించిన 'ఇకోస్ ఆఫ్ లైఫ్'కవిత్వాన్ని తెలుగులోకి కస్తూరి రాజశేఖర్ 'మనోవిహారి' పేరుతో స్వేచ్ఛానువాదం చేసారు.ఈ పుస్తకావిష్కరణసభ త్యాగరాయగానసభలో జరిగింది.ఈ రచయితలతో పాటు డా.పత్తిపాక మోహన్, వారణాశి వేంకట కృష్ణమూర్తి, కస్తూరి నాగేశ్వరరావు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని 'కిన్నెర' మద్దాళి రఘురామ్ నిర్వహించారు. నాలుగేళ్ళపాటు రాసుకున్న ఈ కవిత్వాన్ని కస్తూరి రాజశేఖర్ 2సంవత్సరాల్లో అనువాదాన్ని పూర్తిచేసారని పసుపులేటి పేర్కొన్నారు. అనువాద రచనలో మంచి కవిత్వం గుభాళింపు కన్పించిందని ఆయన అభినందించారు.ఆంగ్ల అనువాదం తెలుగులోకి రావాడం ఆనందంగా ఉందన్నారు.ఈ కవిత్వం ఆత్మ నైవేద్యమని కస్తూరి రాజశేఖర్ పేర్కొన్నారు .పుస్తక రచనకు స్ఫూర్తినిచ్చిన వదినమ్మ విజయలక్ష్మికి ఈ కవిత్వాన్ని కవి రాజశేఖర్ అంకితమిచ్చారు.దైవం-సృష్టి, తొలిప్రేమ-అనుబంధం, అన్వే షణ -వేదన, అనుభవం-విజ్ఞత,వృద్ధక్యం-మరణం..ఇలా 5 శీర్షికలతో 108 కవితలు సంపూర్ణ మానవ జీవన చైతన్యాన్ని వివరిస్తూ ఈ కవిత్వ రచన సాగటం విశేషం!!

# కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు

## ఉజ్వలకు ఉన్నత భవిష్యత్ ఉంది

## పాలమూరు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 05): జీవితంలో కష్టపడితే సాధించలేనిది అంటూ ఏదీ లేదని, ఉన్నత లక్ష్య సాధనే ధ్యేయంగా పట్టుదలతో ముందుకు పోతే ఉజ్వల భవిష్యత్ సొంతం చేసుకున్నవారు అవుతారని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని తిరుమల కాలనీలో ఉన్న ఆర్ఎంపి లక్ష్మిదేవి పద్మనాభం దంపతుల కుమార్తె ఉజ్వలను ఆయన శాలువాతో సన్మానించి సత్కరించారు. గ్రూప్ 1 ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచి కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా ఉజ్వల ఎంపికయ్యింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ఉజ్వల స్వగృహానికి చేరుకుని ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల సమాజంలో తల్లితండ్రులకు మంచి గుర్తించి తెస్తుందన్నారు. కష్టపడి ఇష్టంతో చదివిన ఉజ్వల అనుకున్న విదంగా తల్లితండ్రులకు పేరు తెచ్చిందన్నారు. రానున్న రోజుల్లో ఉద్యోగ రంగంలో మరిన్ని ఉన్నత పదవులు సాదించి ప్రజలకు , సమాజానికి సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట మాజీ కౌన్సిలర్‌లు జూపల్లి కౌసల్య శంకర్, పిల్లి శారదాశేఖర్, నాయకులు దినేష్‌సాగర్, రాఘవేందర్, హరికృష్ణ, రమేశ్‌గౌడ్, నర్సింహ్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 05): కళాశాలలో చదువుకున్న విద్యార్థులంతా 16 సంవత్సరాల తరువాత ఏకమై అధ్యాపకులతో కలసి నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యార్థి దశలో తాము చేసిన చిన్న చిన్న తప్పులు, మంచి పనులు గుర్తు చేసుకుంటూ ప్రస్తుతం సమాజంలో వారి పాత్రను ఒకరికి ఒకరుగా బయటకు చెప్పుకుంటూ వారంతా ఉద్వేగితకు లోనయ్యారు. పట్టణంలోని చైతన్య కళాశాలలో 2007-2009 ఇంటర్మీడియట్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పదహారు ఏళ్ళ తరువాత ఆదివారం తమ కళాశాలలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం కళాశాల డైరక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 16 ఏళ్ల తరువాత గుర్తుపెట్టుకుని మరి అధ్యాపకులను కలుసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఇప్పుడు ఉన్న బీజీ జీవన గమనంలో కనీసం ఐదు సంవత్సరాలకు ఒకసారైనా ఇలా మిత్రులంతా ఒకదగ్గర కలుసుకోవాలని,



అప్పుడు అందరూ సంతోషంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరు ఏదో రంగంలో ఉన్నవారు కావడంతో మిత్రులంతా ఒకరికి ఒకరు అండగా నిలుస్తూ సమాజంలో తమ పాత్ర పోషించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సమారు వంద మంది పూర్వ విద్యార్థులు, కళాశాల పూర్వ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) : ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్ దుడ్డు కృష్ణ యాదవ్ ఆదివారం నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానిజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య తోపాటు వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోవారు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బైకని శ్రీశైలం యాదవ్, జెనిగల యాదగిరి, జాంగిర్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగల సాయన్న విగ్రహ ఆవిష్కరణ 2వ వార్షికోత్సవం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05)፡ చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పండుగల సాయన్న విగ్రహ ఆవిష్కరణ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊరడి నర్సింలు, మండల యువజన అధ్యక్షులు తెలుగు శ్రీనివాస్‌ముదిరాజ్, నాయకులు శివరాజ్, రాంప్రసాద్, వెంకటేష్, గోపాల్, గణేష్, బాలయ్య, శ్రీనివాస్, భిక్షపతి, అంజయ్య, జనార్దన్, నర్సింలు తదితరులు ఉన్నారు.

## సొంత నిధులతో శివాలయ పునర్నిర్మాణ పనులు



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి-పోమాల్‌పల్లి గ్రామాల పరిధిలోని గుట్టపై ఆదివారం శివాలయం పునర్నిమాణ పనులను గ్రామానికి చెందిన కంచుకోట యాదగిరి సొంత నిధులతో ప్రారంభించారు. శివాలయం నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాలు తన సొంత నిధులతో దేవాలయం నిర్మాణ పనులు పూర్తి చేస్తానని తెలిపిన యాదగిరి కుటుంబసభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటి చైర్మెన్ కంచుకోట సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల నాయకుడు ప్రేమ్‌కుమార్‌గౌడ్, గ్రామస్థులు నల్లవోలు శ్రీనివాస్‌రెడ్డి, కుమారస్వామి, బాల్‌రాజు, వేణు, రమేష్, నర్సింహ్మా, వెంకటేష్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చింతల్ దళిత హిందువులకు అన్యాయం జరుగుతుంది



శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) : శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ గ్రామంలో ఉన్న దళిత హిందువులకు తీవ్రంగా అన్యాయం జరిగిందని ఆ గ్రామంలో ఉన్న బాధిత దళితులు ఆరోపించారు. గ్రామంలో క్రిస్టియన్లుగా కొనసాగుతు ప్రభుత్వాన్ని తప్పు దోవపట్టిస్తు అన్యాయంగా కొందరు లబ్ధిపొందుతున్నారని శంషాబాద్ తహశీల్దార్ ని కలిసి వెంటనే వీరికి బీసీ (సీ) 5 సర్టిఫికేట్ జారీసి మాకు న్యాయం చేయాలి వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మార్వో రవీందర్ దత్ సానుకూలంగా స్పందించి పరిశీలించి ప్రభుత్వ శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. రమేష్ తోపాటు ముచ్చింతల్ గ్రామ ఎస్సీ మాదిగ సోదరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి మండల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్0 5) మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం ఇస్తే మండలం లోని అన్ని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తో కలిసి మాట్లాడుతూ. రాజకీయాలలో యువతను ప్రోత్సహించాలని ఆ పార్టీ నాయకుడు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఆశయాలను,అభివృద్ధి సంక్షేమ పథకాలను, పకడ్బందీగా ప్రజలలోకి తీసుకెళ్తూ పార్టీ నియమ, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంశీచందర్ రెడ్డిల తో పాటు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ అభివృద్ధి కోసం నమ్మకంగా పనిచేస్తున్నానని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమనగల్లు జెడ్పీటీసీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాలలో తనకు పూర్తి మద్దతు ఉందని తెలిపారు. పార్టీలకతీతంగా అందరి సహకారంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మద్దతుతో గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో లక్కీ డ్రాలో ముక్కుపుడక



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05):దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో లక్కీ డ్రా లో ముక్కుపుడక రావడం అదృష్టంగా భావిస్తున్నామని లాల్ విజయ్ గౌడ్ అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామంలో శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారికి దేదీప్యమానంగా తొమ్మిది రోజులు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి ముక్కుపుడకను లక్కీడ్రా నిర్వహించారు. అందులో భాగంగా లాల్ విజయ్ గౌడ్ కుటుంబ సభ్యులకు అమ్మవారి ముక్కుపుడక లక్కీ డ్రాలో వెళ్లడయ్యింది. దీంతో వారి కుటుంబ సభ్యులు ఆనందోత్సవాలతో పొంగి, అమ్మవారి ఆశీస్సులు తమపై ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి ముక్కుపుడకను లక్కీడ్రా ద్వారా భక్తులకు అందజేస్తున్నామని యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌ఆర్‌కు దసరా శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి నాయకులు దసర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కెఎల్‌ఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ పిఐసీ చైర్మన్ సత్తినేని వెంట్రామ్‌రె డ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్, రామచంద్రారెడ్డి, చిర్ర సాయిలు, రాణప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, సురేందర్,మదనపాల్‌రెడ్డి, రాకేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com


# అంబేద్కర్ అందించిన వజ్రాయుధం ఓటు హక్కు...

▶▶ బోడుప్పల్లో 346వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
▶▶ రాజకీయ పార్టీలు నిరుపేదలకు, నిజాయితీపరులకు సీట్లు ఇవ్వాలి
▶▶ బడుగు, బలహీన వర్గాలు రాజకీయ రంగంలో రాణించాలి
▶▶ అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య




మేడిపల్లి మేజర్ న్యూస్ అక్టోబర్ 05 డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రజలకు అందించిన వజ్రాయుధం ఓటు హక్కు అని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 346వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించాలి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు ఆయా రిజర్వేషన్లను అనుసరిస్తూ నిరుపేదలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లకు నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా అంబేద్కర్ కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని నిస్వార్థంగా ప్రజాసేవ చేసే నాయకులను మాత్రమే ఓటు వేయాలని, నేడు రాజకీయమంటే ఒక వ్యాపారంలా చూస్తున్నా పార్టీలను, నాయకులను, పక్కన పెట్టాలని, రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగల నాయకులను ఎన్నుకోవడానికి మాత్రమే ఓటు హక్కును వినియోగించాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రొయ్య లక్ష్మీనారాయణ, రాపోలు శ్రీరాములు, బండారి సాయి, చిల్ల అంజయ్య, యేసు రాజు, సగ్గు నరసింహ, జడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న బాల్య స్నేహితుడు బైరం ఉషయ్య అనారోగ్యానికి గురి అయ్యాడు. విషయం తెలుసుకున్న మిత్రులు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.20వేల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజి, మహబూబ్ అలీ, భీమయ్య, మధు, చంద్రశేఖర్, నీలయ్య, ఆంజనేయులు, జలాల్, ఉస్మాన్ అలీ, కేశవులు, నర్సింలు, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, నారాయణ, సీనయ్య, విజయ్, తుప్పలి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుని కలిసిన పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు ను పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జాట్ జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ పట్టణంలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని కొనసాగుతున్న రాజకీయ సమీకరణల గురించి అడిగి తెలుసుకున్నారు.

# మండల వ్యాప్తంగా జడివాన

## అకాల వర్షానికి నేలమట్టం అయిన పత్తి పంటలు లబోదిబోమన్న రైతు



బషీరాబాద్ మేజర్ న్యూస్ అక్టోబర్ 05) బషీరాబాద్ మండల వ్యాప్తంగా ఆదివారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమంయంమంయ్యాంయం బషీరాబాద్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి పక్కన ఉన్న పక్క గోడ కూలీ స్థానిక నివసిస్తున్న వ్యక్తి పై పడడంతో స్థానికులు అబ్దుల్ ఖదీర్, తులసి, రాళ్లలో చిక్కుకున్న వ్యక్తిని కాపాడారు. ఎస్సై నుమాన్ అలీ కి సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని



నివసిస్తున్న వారితో మాట్లాడి వెంటనే పాత ఇండ్ల నుంచి ఖాళీ చేయించారు. అనంతరం మాట్లాడుతూ వర్షం కురిసే సమయంలో పాత ఇండ్లలో నివసం చేరదని హెచ్చరించారు. మండల కేంద్రంలో ఇంకెవరైనా పాత ఇండ్లలో నివాసం ఉంటున్న సమాచారం తనకు సమాచారంఇస్తే వారిని వెంటనే ప్రభుత్వ కార్యాలయాల్లో నివాసం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యాప్తంగా జోరుగా కురుస్తున్న వర్షాలకు చేతికొచ్చిన పంటలు నేలమట్టం కావడంతో రైతులు దిగులు పడుతున్నారు. తమను ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించే విధంగా అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేయాలన్నారు రైతులు.

## అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



చౌడాపూర్,మేజర్ న్యూస్( అక్టోబర్ 05): చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని చౌడాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా పరిగి కరుణాకర్,ఉపాధ్యక్షుడిగా జి.వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా పరిగి నర్సింలు, కమిటీ సలహాదారులుగా పరిగి ఆంజనేయులు,మొగిలిగిద్ద దాసు,ప్రసాద్,గూడెం ప్రభు,రాములు,దాసరి రామకృష్ణ, చెవుల చెన్నయ్య,గంగపూర్ రాములు, ప్రభాకర్, శ్రీను, కృష్ణయ్య గోవర్ధన్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ప్రాథమిక చికిత్స ఎంతో మేలు చేస్తుంది

**పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్**



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) : అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స ఎంతో ఉప యోగకరమని పోచారం మున్సి పాలిటీ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ తెలిపారు. పోచారం మున్సి పాలిటీ పరిధిలోని ప్రకాష్నగర్ కాలనీలో మెరాకిల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నానావత్ రెడ్యా నాయక్ క్లినిక్ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ...మానవాళికి ప్రాథమిక చికిత్స ఎంతో మేలు చేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులోకి రావడానికి సమయం పట్టే సందర్భాల్లో ప్రాథమిక చికిత్స ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజా ఆరోగ్య దృష్ట్యా సమీప ప్రాంతాల్లో క్లినిక్ కు అందుబాటులో ఉండడం అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ రోజుల్లో వైద్యులు దేవుళ్లతో సమానం అని అన్నారు. మెరాకిల్ క్లినిక్ స్థానికులకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, డాక్టర్ శివకృష్ణ, రమేష్, మల్లేష్, మహేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మేడిపల్లి మేజర్ న్యూస్ అక్టోబర్ 05 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి మండల పద్మశాలి సంఘం భవన కార్యాలయంలో ఆదివారం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సంఘం ఎన్నికల ప్రక్రియను నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షుడిగా బండారు మల్లేశం, గౌరవాధ్యక్షుడిగా రుద్ర పాపయ్య, ప్రధాన కార్యదర్శిగా బిట్ల శ్రీనివాస్, కోశాధికారిగా మామిళ్ళపల్లి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా నామాల రవీందర్,గోమారం సుధాకర్, చిప్ప శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు ఆ సంఘ సభ్యులు వివరించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పద్మశాలి సంఘం పటిష్టతకు తన శక్తివంచన లేకుండా పాటుపడతామని అన్నారు. సమిష్టిగా సంఘ కార్యకలాపాలను నిర్వహిస్తూ అందరి సహాయ సహకారాలతో పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు బండారు మల్లేశం, ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేక్ వెంకటస్వామి 96వ జయంతి కార్యక్రమం



చౌడాపూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 05):చౌడాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర మాజీ మంత్రివర్యులు నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఆయన ఎంతో కృషిచేసి,తెలంగాణ కోసం కేంద్రన్ని ఒప్పించి తెలంగాణ ఏర్పాటుకు ఎంతో కృషిచేసిన వ్యక్తి కీర్తిశేషులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి 96వ జయంతి వేడుకను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల ఎస్టీ సెల్ నాయకులు నరసింహ నాయక్,శివరాం నాయక్,ఉమాపతి రెడ్డి,పుట్ట యాదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,కొకటం శివశంకర్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్,చేవ్వ యాదయ్య,కృష్ణయ్య,పరిగి రాములు,రాము,గోపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# హయత్ కౌంటి కాలనీలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం




- "హయత్ కౌంటీలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఘన సన్మానం"
- "త్రాగునీటి సమస్య పరిష్కారంతో ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది"
- "కాలనీవాసులతో ముఖాముఖిగా మాట్లాడిన ఎమ్మెల్యే సబితా రెడ్డి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05): ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న త్రాగునీటి సమస్యకు పరిష్కరణ లభించడం పట్ల కాలనీ వాసులందరూ ఆనందంగా ఉన్నామని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు మహమ్మద్ అక్విల్ ఆధ్వర్యంలో హయత్ కౌంటీలో ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో ప్రజల్లో సంతోషం వెల్లివిడిసిన ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ మాజీ మంత్రి, నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కి కాలనీవాసులు ఘన సన్మానం చేశారు.

ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షులు మహమ్మద్ అక్విల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాలనీని సందర్శించి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు..త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.350 కోట్లు మంజూరు చేశారు. త్వరలో అన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా సక్రమంగా కొనసాగుతుంది అని ఆమె తెలిపారు.కాలనీలోని సిసి రోడ్లు, పార్క్ అభివృద్ధి, బస్తీ దవాఖాన స్థాపన, వృద్ధాప్య పెన్షన్ల వంటి అంశాలపై కాలనీవాసుల వినతిని స్వీకరించి, వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పక్కనున్న షరీఫ్ నగర్, డ్రీమ్ సిటీ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలపై వెంటనే హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ రావూఫ్, టేకుల భాస్కర్ రెడ్డి, బొర్రా మాధవరెడ్డి, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచిచేయాలనే ఎంపిటిసి బరిలో ఉంటాను



– నందిగామ మాజీ సర్పంచ్ వంకాయల రానిరెడ్డి

నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05): మానవ సేవయే మాధవసేవ అన్న తలంపుతో తనవంతుగా ప్రజలకు మంచిచేయాలన్న సంకల్పంతో రాబోవు స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి బరిలో ఉంటున్నట్లు నందిగామ మాజీ సర్పంచ్ వంకాయల రానిరెడ్డి( రామన్న) తెలిపారు. ప్రత్యక్ష రాజకీయాల్లో స్వార్థం పెరిగిపోయిందని, రాజకీయం అంటే కేవలం ప్రజల్లో వ్యాపార దృక్పథంగానే పరిగణించే పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో నిస్వార్థంగా ప్రజలందరికి తనవంతుగా చేతనైనా సహాయం అందించి వారి సమస్యలను దూరం చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నందిగామ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నేత వంకాయల రానీరెడ్డి(రామన్న) మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ నందిగామ ఎంపీటీసీ –3 జనరల్ కావడంతో ఆ స్థానంలో తాను బరిలో ఉంటున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ స్థానం సైతం జనరల్‌కు కేటాయించడ బడడంతో తాను ఎంపీటీసీ బరిలో ఉంటునే ఎంపిపి పదవీ ద్వారా కేవలం ఎంపిటిసి ప్రాదేశిక స్థానం పరిధిలోనే కాకుండ మండల ప్రజలకు సేవ చేయడానికి ఆసక్తితో ఉన్నట్లు వివరించారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో ఉన్న తనకు బిఆర్ఎస్ మండల అధిష్టానం ఎంపిటిసి స్థానం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# పరుగుపందెం పోటీల్లో సత్తా చాటిన కడ్తాల్ కానిస్టేబుల్‌కు సి.ఐ సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05):కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి శివారులోని కైలాస్‌పురి మహేశ్వర మహాపిరమిడ్ ఆవరణలో ఆదివారం తెలంగాణ అల్ట్రా మారథన్ రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చందన్‌సింగ్ 5కిలోమీటర్ల పరుగు పందెంలో సత్తాచాటి మొదటి బహుమతిని గెలుచుకున్నారు. ఈమేరకు పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కానిస్టేబుల్ చందన్‌సింగ్‌ను కడ్తాల్ సి.ఐ గంగాధర్, ఎస్.ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్‌లు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా సి.ఐ గంగాధర్ మాట్లాడుతూ పరుగు పందెం పోటీలలో సత్తాచాటిన చందన్‌సింగ్ పోలీసు వృత్తికి గర్వకారణమన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉద్యోగులు, సిబ్బందితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బైట్స్, అరేబియన్ రెస్టారెంట్లును ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

-"మీర్ పేట్ లో కొత్త ఆహార కేంద్రాలతో ప్రాంతానికి కొత్త ఊపు.."

- "వ్యాపార, ఉపాధి అవకాశాల పెంపుపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మైత్రిపురం, గాయత్రి నగర్ ప్రాంతాల్లో కొత్తగా నిర్మించిన బైట్స్ రెస్టారెంట్, అరేబియన్ రెస్టారెంట్లను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శనివారం ఘనంగా ప్రారంభించారు.రెండు రెస్టారెంట్ల ఆరంభంతో స్థానికుల్లో ఉత్సాహం నెలకొంది. ఆధునిక సౌకర్యాలతో, కుటుంబాలకు అనుకూల వాతావరణంలో ఆహార సేవలు అందించే ఈ రెస్టారెంట్లు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మీర్ పేట్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇలాంటి వాణిజ్య సంస్థలు ఏర్పడటం ద్వారా ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి అన్నారు. ప్రజల విశ్వాసం పొందేలా నాణ్యత, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి అని ఆమె పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, హోటల్ యాజమాన్యం, సిబ్బంది, పార్టీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విజన్ శేషాద్రి నగర్ కాలనీలో కొత్త మాస్క్ లైట్ ప్రారంభం

"కాలనీ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేస్తామని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి హామీ.."



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05): నాలుగో డివిజన్ విజన్ శేషాద్రి నగర్ కాలనీలో మాస్క్ లైట్స్ ప్రారంభం.

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ వార్డులో గల విజన్ శేషాద్రి నగర్ కాలనీ పార్కు స్థలంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కాలనీని సందర్శించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి స్వయంగా విరాళంగా అందించిన మాస్క్ లైట్‌ను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హాజరై, ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాలనీ సభ్యులతో మాట్లాడిన ఆయన,కాలనీలో మిగిలిన రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాలనీలో జరుగుతున్న కొన్ని సామాజిక వ్యతిరేక కార్యకలాపాలపై కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సమస్యలను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రోటేటింగ్ సీసీ కెమెరాలను పార్క్‌లో ఏర్పాటు చేయనున్నట్లు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి బసప్ప సేవలకు నిరుపేదల కృతజ్ఞతలు

సొంత నిధులతో నిరుపేదల ఇళ్లకు సిమెంట్ బస్తాలు అందజేత




నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 05):వర్తమాన సమాజంలో పక్కింటివారు ఆపదలో ఉన్నా పట్టించుకోని వారుండగా ఉన్నంతలో పరులకు సహాయపడాలన్న సంకల్పంతో నందిగామ మండలం చలివేంద్రిగూడకు చెందిన ప్రముఖ న్యాయవాది, బికె చాంబర్స్ అధినేత, రంగాపూర్ మాజీ ఎంపీటీసీ మోముల బసప్ప సేవా కార్యక్రమాల నిర్వాహణతో స్థానికుల మన్ననలు పొందుతున్నారు. ఈమేరకు చలివేంద్రిగుడ గ్రామానికి చెందిన నిరుపేదలకు వడ్డే మహేష్, వడ్డే మల్లేష్‌లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా వారి ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇల్లు కట్టేందుకు వీలు కాలేదు. ఈ విషయం తెలుసుకున్న బసప్ప నిరుపేదలకు సిమెంట్ బస్తాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బసప్ప మాట్లాడుతూ తమ రాజకీయ గురువులైన మాజీ మంత్రి డాక్టర్ పి శంకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, తన ఆత్మీయ మిత్రుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశయాలకు అనుగుణంగా తన తండ్రి జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సిమెంట్ బస్తాలు అందజేసినందుకు నిరుపేదలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకోలు సుదర్శన్ గౌడ్, నోముల రాజేష్, అంజయ్య, మధు, ధర్మ నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని షేర్ టీను ప్రారంభించిన డైరెక్టర్ సుకుమార్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాత తైవాన్ కి చేందిన తైవానికి బోబా టీ బ్రాండ్ హైదరాబాద్ లో అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉందని ప్రముఖ సినీ దర్శకుడు సుకుమార్ అన్నారు. షేర్ టీ, హైటెక్ సిటీలోని ఇనార్బిట్ మాల్‌లో భారతదేశ మొదటి అవుట్‌లెట్ ను దర్శకుడు సుకుమార్ తో పాటు మేనేజింగ్ పార్టనర్స్ ప్రవీణ్, అరుణ్, వికాస్, తేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దర్శకుడు సుకుమార్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు ఎంతగా ఇష్టపడి తీసుకునే బోబాటి.... షేర్ టీ పేరుతో హైదరాబాద్లో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని సినీ దర్శకుడు సుకుమార్ తెలిపారు. విదేశాల్లో ఈ బోబాటీని తీసుకునేందుకు చిన్న పిల్లలతో క్యూలైన్లో నిలబడడం ఎన్నో దేశాల్లో చూశానని%ొ% అమెరికాలో కూడా ఈ బ్రాండ్ కి మంచి డిమాండ్ ఉందని ఆయన తెలిపారు. తైవాన్ దేశానికి సంబంధించిన అథేంటిక్ రుతులతో ప్రత్యేకంగా తైవాన్ టెక్నీషియన్ తీసుకువచ్చి మరి హైదరాబాద్లో షేర్ టీ ప్రారంభించడం నిర్వాహకులను అభినందించారు. విదేశాల్లో సినిమాలకు షూటింగ్లోకి వెళ్ళినప్పుడు తాను ఎన్నో సార్లు ఈ బోబాటీ ని సేవించానని%ొ%చిన్నారులకు ఇది ఎంతగానో ఇష్టమైన స్పాట్ గా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించబడిన ఈ అవుట్‌లెట్, షేర్ టీ యువత ప్రతిబింబించే శక్తివంతమైన, సమకాలీన వాతావరణాన్ని అందిస్తుంది.

# ఆత్మీయంగా విజయదశమి ఉత్సవం

### శతాబ్దీ ఉత్సవాల భాగంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ





కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్,05): కీసర, బండ్లగూడ బస్తీలలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.సంఘ కార్య శతాబ్దీ ఉత్సవాల భాగంగా ఈ వేడుకలు ప్రత్యేకంగా నిర్వహించారు. ఉత్సవ ప్రాంగణం స్వయంసేవకులతో కిక్కిరిసిపోయింది. గణవేశ్ (యూనిఫాం)లో హాజరైన స్వయంసేవకులతో కళకళలాడిన వేదిక, కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చిన బస్తీ ప్రజలతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.సమాజ నిర్మాణంలో కీలక పాత్ర - వక్తల వ్యాఖ్యలు: బండ్లగూడలో జరిగిన కార్యక్రమానికి మల్కాజ్గిరి గో సేవ ప్రముఖ పంతంగి బాలమురళీకృష్ణ ముఖ్య వక్తగా,కీసరలో జరిగిన ఉత్సవానికి ఆర్ఎస్ఎస్ కుషాయిగూడ నగర్ కార్యవాహ దొంతిరి సాయిరామ్ రెడ్డి వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,..“రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం దేశ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోంది.1925లో స్థాపించబడిన ఈ సంస్థ శతాబ్దాన్ని పూర్తి చేసుకుంటూ, సమాజంలో సేవా భావన, సదభావం, జాతీయ చైతన్యానికి చిహ్నంగా నిలిచింది,” అని పేర్కొన్నారు. “పంచ పరివర్తన సిద్ధాంతం ద్వారా కు టుంబం, విద్య, సమాజం, దేవాలయం, గ్రామం అనే ఐదు స్థాయిల్లో మార్పులు చోటుచేసుకుంటే దేశం బలపడుతుంది.ప్రతి వ్యక్తి తన పరిధిలో నైతిక విలువలతో నడుచుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుంది,” అని వారు తెలిపారు. శతాబ్దోత్సవాల శ్రేణిలో రాష్ట్రవ్యాప్త విస్తరణ:రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఈ సంవత్సరం శతాబ్దాన్ని పూర్తి చేసుకుంటోంది.దీనిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా “సంఘ కార్య శతాబ్దీ ఉత్సవాలు” ప్రారంభమయ్యాయి.రాష్ట్రవ్యాప్తంగా సమాజిక సదభావ్ డ్రైవ్, జన సంపర్క్ అభియాన్ వంటి ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలంగాణలో ఈ ఏడాది సుమారు 392 కొత్త ఆర్ఎస్ఎస్ శాఖలు ఏర్పాటయ్యాయి. శతాబ్దోత్సవాల సందర్భంగా మరో 4,000 శాఖలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో సంస్థ కార్యకర్తలు విస్తృతంగా పని చేస్తున్నారు.సేవా కార్యక్రమాల్లో ముందున్న స్వయంసేవకులు: ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవాభారతి ఇటీవల కామరెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టింది. వందలాది మంది వాలంటీర్లు ఆహారం, త్రాగునీరు, ఔషధాలు పంపిణీ చేసి ప్రజల పట్ల తమ సేవా తత్వాన్ని ప్రదర్శించారు.ఈ చర్యలు సమాజంలో ఆర్ఎస్ఎస్ సేవా దృక్పథాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర శారీరక ప్రముఖ్ మొగుళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బస్తీ ప్రముఖ్ సానాల వెంకట చారి, కీసర బస్తీ ప్రముఖ్ చినింగని ఆనంద్‌రావు,గ్రామ ప్రముఖుల రాం మోహన్, పండుగ రామకృష్ణ,నల్ల వెంకట్ రెడ్డి,బండారు శ్రీనివాస్ రెడ్డి,మెట్టు మహేందర్,రామిడి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదనంగా యువ స్వయంసేవకులు, కుటుంబ సభ్యులు, మహిళా బృందాలు పాల్గొని విజయదశమి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# సాయి సంజీవన్ నగర్ కాలనీ నూతన బాడీ ఎన్నికలు

### అధ్యక్షుడిగా ఐదవసారి ఎన్.విజయ్ ఏకగ్రీవ ఎన్నిక - కొత్త బృందానికి శుభాకాంక్షలు వెల్లువ



కీసర,మేజర్ న్యూస్, అక్టోబర్ 5: సాయి సంజీవన్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం కొత్త నిర్వాహక సంఘం ఎన్నికలు ఉత్సాహంగా నిర్వహించారు. కాలనీ నివాసుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఎన్.విజయ్ ఐదవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సభ్యులు, పెద్దలు, కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. గత నాలుగు పర్యాయాలు విజయవంతంగా బాధ్యతలు నిర్వహించినందుకు ఆయనపై సభ్యులు మరోసారి విశ్వాసం ఉంచినట్లు తెలిపారు. జనరల్ సెక్రటరీగా కె. ధనంజయ్, ట్రెజరర్‌గా ఎస్. లక్ష్మీ ప్రసాద్ లు ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా పి. రమేశ్, కె. రవి చంద్ర లు ఎంపికయ్యారు. ఆర్గనైజింగ్ కమిటీగా చందన్ కుమార్, పి. హరి, బి. అజయ్, ప్రశాంత్ రెడ్డి లు ఎన్నికయ్యారు. జాయింట్ ట్రెజరర్స్‌గా కిషోర్ బాబు, చందన్, జాయింట్ సెక్రటరీలుగా వి. తిరుమల్లేశ్, శివ ప్రసాద్ లు ఎన్నికయ్యారు. కల్చరల్ సెక్రటరీలుగా బి. రఘు, పి. కార్తిక్, స్పోక్స్ పర్సన్‌గా కె. సత్యదేవ్ బాధ్యతలు స్వీకరించారు.మహిళా విభాగం, సలహా బృందం నియామకం: మహిళా విభాగంలో మౌనికా, సీమ కుమారి, దివ్య తేజశ్వి, స్వర్ణ రెడ్డి గార్లు చోటు దక్కించుకున్నారు.అడ్వైజర్లుగా బి. శ్రీనివాస్ రావు, జి. నారాయణ, బి. సుధాకర్ గార్లు ఎంపికయ్యారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా శ్యామ్ తివారీ హాజరయ్యారు. ఆయన కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ యువ నాయకుడు రాహుల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అనంత రెడ్డి, హరిబాబు, వెంకట్ రెడ్డి, అలాగే మాజీ వార్డ్ సభ్యుడు సిహెచ్. సాయినాథ్ గౌడ్ గార్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి, ఐక్యత, సామాజిక సేవ కోసం కొత్త కమిటీ కృషి చేయాలని సూచించారు. సభ్యులు ఏకతా భావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.“ప్రజల విశ్వాసం నిలబెట్టుకుంటాం” %-% ఎన్.విజయ్‌కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ఎన్.విజయ్ మాట్లాడుతూ, “ఇప్పటికే సభ్యులు చూపించిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. కాలనీ శుభ్రత, భద్రత, నీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై మరింత చురుకుగా పనిచేస్తాం. ప్రజలతో కలిసి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం” అని తెలిపారు.

# వికారాబాద్ జెడ్పీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుంది

- బీజేపీ కి ప్రజల్లో మంచి ఆదరణ ఉంది
- స్థానిక సంస్థల బీజేపీ పార్టీ జిల్లా కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అన్ని పార్టీలకు గట్టిపోటీ ఇస్తుందని,ఇందులో భాగంగానే వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మెన్ పీఠాన్ని బీజేపీ పార్టీ కైవసం చేసుకుంటుందని వికారాబాద్ జిల్లా స్థానిక సంస్థల బీజేపీ పార్టీ కన్వీనర్ తాండూరుకు చెందిన బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు.ఆదివారం నాడు తాండూర్ పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో అన్ని ఎంపీటీసీ స్థానాలైన 227 స్థానాలకు 20 జెడ్పిటిసి స్థానాలకు బీజేపీ పార్టీ పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు.ఇప్పటికే పది మండలాల నుంచి ఎంపీటీసీ,జెడ్పిటిసి లకు పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని అన్నారు.జెడ్పీ ఛైర్మెన్ స్థానం కోసం ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారని ఆయన అన్నారు.ప్రతి ఎంపీటీసీ,జెడ్పిటిసి కోసం పోటీ పడే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అన్ని దరఖాస్తులను రాష్ట్ర కోర్ కమిటీ,జిల్లా కోర్ కమిటీలు పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు.అలాగే కోట్ పల్లి మండలంలో కూడా ఎంపీటీసీ,జెడ్పిటిసి స్థానాలకు పోటీ పడుతున్నారని,వారి నుండి కూడా దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు.తాండూరు మండల స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలను బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ కు అప్పగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నేతలు:మనోహర్ రావు,బాలీ శివకుమార్,సాయి రెడ్డి,సుదర్శన్ గౌడ్,జుంటిపల్లి వెంకటేష్,నూతనంగా ఎన్నికైన వడ్ల విజయ్ కుమార్,లాలయ్య,కుర్వ జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌కి దసరా శుభాకాంక్షలు తెలిపిన డిసిసి జనరల్ సెక్రెటరీ ఈ. వెంకటయ్య,మణయ్య యాదవ్



మోమిన్ పెట్ ,మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ మరియు వికారాబాద్ ప్రస్తుతఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ని నగరంలోని ఆయన నివాసంలో ఆదివారం మొరంగ పల్లి గ్రామ నాయకులతో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ ఈ. వెంకటయ్య, మణెయ్య యాదవ్ ,నాయకులు పి.బాబు ,చిన్న నరసింహులు, ఈ రాసయ్య ,ఎస్ బాబు డి శేఖర్ ఈ. రా జు ఓ శ్రీనివాస్ పి మల్లయ్య పాల్గొన్నారు.

## నూతనకల్ గ్రామంలో విజయవంతంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 5 ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 విజయవంతంగా పూర్తయింది. టోర్నీలో ఆరు జట్లు పాల్గొనగా ఫైనల్ లో స్మాషర్స్ %జం% స్టీల్ కామెండర్స్ తలపడగా,రాము కెప్టెన్సీ లో స్టీల్ కమాండర్స్ జట్టు ఫైనల్ విజేతగా గెలుపొందడం జరిగింది. ఫైనల్లో అద్భుతంగా బోలింగ్ చేసి మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన నందుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. టోర్నీ ఆశాంతం అద్భుతంగా రాణించిన కుమ్మరి సాయి బెస్ట్ బ్యాటర్ అవార్డు లభించింది. అలాగే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గారి భాగారి నవీన్ కుమార్ అవార్డు లభించింది. బెస్ట్ బౌలర్ గా చిన్నోళ్ల అక్షయ్ అవార్డు లభించింది. క్రీడలు మానసిక ఉల్లాసనికి ఎంతగానో తోడ్పడతాయని, యువత నేడు మొబైల్ ఫోన్ల వాడకంతో పక్కవారితో కూడా మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారని దాని నుండి క్రీడల వైపు వారిని మళ్లించడం వారికి తగిన ప్రోత్సాహం అందించడం ఎంతో సంతోషంగా ఉందని క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్, మంగలి శ్రీనాథ్, వడ్ల సాయికుమార్, మధు యాదవ్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయ ఢంకా మోగించాలి

-బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్



ధారూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 5): స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో భవిష్యత్ కార్యాచరణ సమావేశం జరిగింది.జడ్పీటీసీ తో పాటు అన్ని ఎంపీటీసీ లు సర్పంచ్ స్థానాలకు పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని ప్రస్తుతం మోదీ జీ సంక్షేమ పథకాల వల్ల ప్రజల్లో పార్టీ పైన గట్టి నమ్మకం ఏర్పడిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పార్టీ జడ్పీటీసీ ఇంచార్జ్ సిహెచ్.వెంకటయ్య, మండల ఎంపీటీసీ ఇంచార్జి నరేందర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్,కృష్ణ రవీందర్ గౌడ్,ఎఎంసి మాజీ చైర్మన్ కావలి అంజయ్య, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపాల్,మాజీ సర్పంచ్ లు బాబయ్య ,శ్రీనివాస్ నాయక్ మరియు మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై నుమాన్ అలీ


బషీరాబాద్ మేజర్ న్యూస్ అక్టోబర్ 05) మండలం పరిధిలోని మైల్వార్ గ్రామం లో అర్ధరాత్రి సమయం 01.30 గంటల సమయంలో, బషీరాబాద్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా, ఇసుక అక్రమ రవాణా జరుగుతోందనే విశ్వసనీయ సమాచారం మేరకు, పోలీసులు మైల్వార్ గ్రామ శివారులోని వాగు ప్రాంతానికి చేరుకోగా, అక్కడ మైల్వార్ గ్రామానికి చెందిన మున్నూరు శామప్ప (తండ్రి: లక్ష్మప్ప) తన ట్రాక్టర్ లో ఇసుకను తీసుకుని వస్తుండగా, పోలీస్ సిబ్బంది ట్రాక్టర్‌ను ఆపి డ్రైవర్‌ను విచారించి, ఇసుక రవాణాకు సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో, పోలీస్ సిబ్బంది ఆ ట్రాక్టర్‌తోపాటు ఇసుకను స్వాధీనం చేసుకుని, బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు బషీరాబాద్ మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆదివారం ఎస్ఐ నుమన్ అల్లి హెచ్చరించారు

# దసరాకు సొంత ఊర్లకు వెళ్ళిన వారి తిరుగు ప్రయాణం




మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 5 రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ఘనంగా జరుపుకునే పండుగలలో దసరా కూడా ముఖ్యమైనది. దసరా పండుగను పురస్కరించుకొని హైదరాబాద్ నుండి సొంత గ్రామాలకు వెళ్లినవారు దసరా సెలవులు ఆదివారం సాయంత్రం తో ముగియడంతో సోమవారం ఉదయం ఆఫీసులు, పాఠశాలలు పండుగను పున ప్రారంభం అవ్వడంతో సొంత గ్రామాలకు వెళ్లిన వారు తిరుగు ప్రయాణం కట్టడంతో టోల్ గేట్, చెక్ పోస్ట్, వద్ద కిలోమీటర్ల మేర వాహనాల రద్దీ ఏర్పడింది. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ఉండడం వల్ల ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే విడిచిపెట్టడంతో వాహనాల రద్దీ తీవ్రంగా ఏర్పడిందని దానితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

## అమ్మవారి చీర సబితమ్మకు బహుమతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05):దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు దూడల శ్రీనివాస్ గౌడ్ దుర్గామాత అమ్మవారి చీరను వేలంపాటలో దక్కించుకొని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి బహుమతిగా అందజేశారు. జల్ పల్లి మున్సిపాలిటీ వికర్ సెక్షన్ కాలనీలో ప్రతిష్టించిన అమ్మవారి చీరల వేలంపాటలో దూడల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, సరస్వతి అమ్మవారి చీరను 40 వేల రూపాయలకు దక్కించుకొని, ఆదివారం ఉదయం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి చీరను బహుమతిగా అందజేసి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటున్న ఎమ్మెల్యే సబితమ్మకు దుర్గామాత ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని, అందుకు నిదర్శనంగా అమ్మవారి చీరను వేలం పాటలో దక్కించుకొని బహుమతిగా అందించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు నా బలం, బలగం అని అన్నారు. నా మీద ప్రేమతో అమ్మవారి చీరను బహుకరించిన శ్రీనివాస్ గౌడ్ ను అభినందించి, దుర్గామాత ఆశీస్సులు ఆయనకు ఎప్పుడు ఉండాలని ఆశీర్వదించారు. అలాగే నన్ను నమ్ముకున్న మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో దూడల భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

## జాగృతి అభివృద్ధి కోసం కృషి చేయాలి

### తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



కందుకూరు, మేజర్న్యూస్(అక్టోబర్ 05): ప్రజా సమస్యలపై పోరాడుతూ,జాగృతి అభివృద్ధికోసం కృషి చేయాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సూచించారు. ఆదివారం నగరంలోని జాగృతి ప్రధానకార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా కప్పాటి పాండురంగారెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందుగుల సత్యనారాయణ,రాష్ట్ర కమిటీ సభ్యులుగా కోలా శ్రీనివాస్‌ల నియమించినందుకుగానుపుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాండురంగారెడ్డి మాట్లాడుతూ...జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు సంస్థ నియమాలను లోబడి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగృతి అభివృద్ధి కోసమే సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి ప్రజల అభిమానాన్ని చూరగొంటామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎండెల బాబురావు, సబావత్ గణేష్‌నాయక్, రవి నాయక్, సుజాత,అర్చన సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో అజరామరమైన ఆత్మ గడ్డం వెంకటస్వామి జయంతి ఉత్సవాలు

### సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేతను స్మరించిన అధికారులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్, 05): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహానేత గడ్డం వెంకటస్వామి 96వ జయంతి ఉత్సవాలు ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,.. గడ్డం వెంకటస్వామి సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాటం చేసిన మహానేత అని గుర్తుచేశారు. కార్మిక హక్కుల సాధనలో ఆయన చూపిన ధృడసంకల్పం, ప్రజల పట్ల చూపిన అంకితభావం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అలాగే ఆయన ప్రజల సంక్షేమం కోసం చేసిన కృషి, కుల%-%మత భేదాలు లేకుండా సమాన సమాజ నిర్మాణానికి చేసిన త్యాగాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి దేవత సుధాకర్, రెవెన్యూ శాఖ అధికారిగా సంతోష్‌కుమార్, యువజన క్రీడల శాఖ నుండి నరసింహారెడ్డి, అటవీ శాఖ నుండి శ్రీనివాసరెడ్డి, తూముకుంట మున్సిపల్ పారిశుద్ధ్య సూపర్వైజర్ మేడి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సూర్య దినపత్రిక డైరెక్టర్ రాంచందర్ రావు పుత్రుడు ఆదిత్య రిసెప్షన్‌లో

## పాల్గొన్న వికారాబాద్ సూర్య జర్నలిస్టులు



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)ః సూర్య దినపత్రిక డైరెక్టర్ రాంచందర్ రావు పుత్రుడు ఆధిత్య- సాహిత్య రిసెప్షన్‌ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం మొహినాబాద్ అజీజ్‌నగర్‌లో పివి కన్వెన్షన్‌లో ఈ వేడులకను నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరై ముందుగా నేటి సూర్య దినపత్రిక అధినేత నూకారపు సూర్య ప్రకాష్‌రావును వికారాబాద్ బ్యూరో ఇంచార్జ్ రాఘవేందర్, తాండూర్ ఆర్‌సి ఇంచార్జ్ రాంచందర్, వికారాబాద్, పూడూర్ రిపోర్టలు పి. అశోక్, శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్నారు.

సూర్య పత్రిక అధినేత సూర్య ప్రకాష్ రావు గారితో తాండూరు ఇంచార్జి రాంచందర్



నేటి దినపత్రిక సూర్య అధినేత నూకరాపు సూర్యప్రకాష్ రావు, మరియు సూర్య పత్రిక డైరెక్టర్ రాంచందర్ రావు తో తాండూరు నియోజకవర్గం సూర్య ఇంచార్జి రాంచందర్ నేడు ఆదివారం నాడు కలిశారు. హైదరాబాద్ నగర సమీపంలోని అజీజ్ నగర్ లోగల ఓ రిసార్ట్ లో రాంచందర్ రావు తనయుడైన ఆదిత్య రిసెప్షన్ వేడుకలు జరిగాయి. రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న దృశ్యం. ఈ వేడుకల్లో తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల నెట్వర్క్ ఇంచార్జ్ భాస్కర్ రావు,వికారాబాద్ జిల్లా బ్యూరో రాఘవేందర్ తోపాటు వికారాబాద్,పూడూరు జర్నలిస్టులు అశోక్,శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి టికెట్ గొల్ల యాదయ్య యాదవ్‌కే ఇవ్వాలి

### బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజుగుప్త



రాజు గుప్తా బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి



గొల్ల యాదయ్య యాదవ్

ధారూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 5): బీఆర్ఎస్ పార్టీ ధారూర్ జడ్పిటిసి టికెట్ గొల్ల యాదయ్య యాదవ్ కే ఇవ్వాలని బీఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజుగుప్త ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్ల యాదయ్య యాదవ్ బీఆర్ఎస్ పార్టీలో బలమైన నేతగా ఉన్నాడని బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా ఉండి పార్టీ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నాడని అతనికి ఇప్పుడు జరగబోయే ఎన్నికలలో బీసీలకే అవకాశం కల్పించడంతో బీసీ నాయకులలో బలమైన నేతగా ఆయన ఉన్నాడని బీఆర్ఎస్ పార్టీ నుండి జడ్పిటిసి టికెట్ ఇచ్చి ఆయనకు మద్దతుగా అందరూ గెలుపు కోసం పనిచేయాలని ఆయన అన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ఆమనగల్లు, మేజర్ న్యూస్, (అక్టోబర్ 05 ): కల్వకుర్తి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది లక్ష్మణశర్మ స్వగృహంలో ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన నామకరణమహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో కలిసి న్యాయవాదులు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.